ChimataMusic.com

# ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

**చిత్రం: అమరదీపం (1977)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

అనురాగానికనువైన శృతికలిపినాము!!

ఆహా.. ఊహు. ఆహా.. ఊహు

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

మన కళ్యాణ శుభవేళ మోగించు మేళమో!!

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

**చరణం 1:**

ఎదలో మెదిలే.. సంగతులన్నీ..

పలికెను సంగీతమై.. పలికెను సంగీతమై..

కలిసిన కన్నుల.. మెరిసే కళలే..

వెలిసెను గమకములై.. వెలిసెను గమకములై!!

హొయలైన నడకలె లయలైనవి..

చతురాడు నవ్వులె గతులైనవి..

సరి సరి అనగానె..మరి మరి కొసరాడు

మురిపాలె మన జంట స్వరమైనదీ..

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

మన కళ్యాణ శుభవేళ మోగించు మేళమో!!

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

## చరణం 2:

విరికన్నె తనకు.. పరువమె కాదు..

పరువు కలదన్నదీ.. పరువు కలదన్నదీ..

భ్రమరము తనకు.. అనుభవమే కాదు..

అనుబంధముందన్నదీ.. అనుబంధముందన్నదీ..

కోకిలమ్మ గుండెకు గొంతున్నదీ..

కొమ్మలో దానికి గూడున్నదీ..

సరి మగవానికి సగమని తలపోయు..

మన జంటకేజంట సరి ఉన్నదీ??

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??

అనురాగానికనువైన శృతికలిపినాము!!

ఏ రాగమో?? ఇది ఏ తాళమో??